

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



# నేటి దర్శిని


WWW.NETIDARSHINI.COM
RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి బుధవారం 11-03-2026 సంపుటి: 01 సంచిక : 266 వేల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని
Ranga Reddy Wednesday 11-03-2026 Volume :01 Issue: 266 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani





Contact Number
9059328777

- ఆస్తులు, ఆయుధ నిల్వపై వైమానిక దాడులు
- లెబనాన్‌లో పలువురిని హతమార్చిన ఐడీఎఫ్
- బాలిస్టిక్ క్షిపణిని కుల్చేసిన సౌదీ అరేబియా
- ఇరాన్ ప్రజల చేతుల్లోనే రాజకీయ భవిష్యత్తు
- ఇరాన్ విముక్తి ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉంది
- ఇరాన్ లో నిరంకుశ పాలన రాజ్యమేలుతుంది
- ఇరాన్ పై ఇంకా మా యుద్ధం కొనసాగుతుంది
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు వ్యాఖ్యలు


## లెబనాన్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

లెబనాన్,
పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతోంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్‌కు చెందిన ఐడీఎఫ్ విరుచుకుపడింది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లాకు చెందిన అల్ క్వార్డ్ అల్ హసన్ అసోసియేషన్ ఆస్తులు, ఆయుధ నిల్వ సౌకర్యాలపై వైమానిక దాడులు చేపట్టింది. హెజ్‌బొల్లా సైనిక సామర్థ్యాలను మరింత దెబ్బతియడానికి ఈ దాడులను ఐడీఎఫ్ చేసింది. ఈ మేరకు ఐడీఎఫ్ ఎక్స్ పోస్టులో పేర్కొంది.అలాగే లెబనాన్ రాజధాని బీరూట్‌లో కచ్చితమైన దాడులు జరిపినట్లు మరో ఎక్స్ పోస్టులో ఐడీఎఫ్ పేర్కొంది. ఈ దాడుల్లో లెబనాన్ కార్ప్స్‌లోని ఐదుగురు సీనియర్ కమాండర్లను హతమార్చినట్లు తెలిపింది. "లెబనాన్ కార్ప్స్ కమాండర్ దావూద్ అలీ జాదే, లెబనాన్‌లోని ఇరాన్ కుద్‌ఫోర్స్ శాఖలకు నిధులను బదిలీ చేసే మాజిద్ హసిని, లెబనాన్ కార్ప్స్ ఇంటెలిజెన్స్ సెక్టార్ కమాండర్ అలీ రెజా అజార్, లెబనాన్ కార్ప్స్‌లో ఇంటెలిజెన్స్ ఆపరేటివ్ హసన్ అహ్మాద్‌ను

-మిగతా 2 లో

# పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం

అమెరికాతో చర్చల ప్రసక్తే లేదన్న ఇరాన్





## బెంగాల్లో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

- ఇసి ఆదేవాల మేరకే ఉద్యోగులు పనిచేయాలి
- అర్హులైన ఏ ఒక్కరి పేరూ తొలగిం చలేదు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

కోల్‌కతా - మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)
ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఏ ఒక్క ఓటరును తొలగించేది లేదని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా ఎన్నికలు జరపడానికే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. ఎన్నికల పక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసీ ఆదేశాల మేరకు పనిచేయాల్సి ఉంటుందని, ఎలాంటి లోటుపాట్లను సహించేది లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు, అధికారులతో వరుస సమావేశాల అనంతరం మీడియాతో సీఈసీ మంగళవారంనాడు మాట్లాడారు.పశ్చిమబెంగాల్‌లో 80,000 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వీటిలో 61,000 బూత్‌లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయని సీఈసీ చెప్పారు. ఓటింగ్ పక్రియలో పారదర్శకత, అవకతవకల నిరోధానికి అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్‌కాస్టింగ్ పక్రియ అమలు చేస్తామని తెలిపారు. రాజ్యంగం ప్రకారమే ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించామని, పూర్తిగా పారదర్శకతంగా జరిగిందని తెలిపారు. ఢిల్లీ వెళ్లిన తర్వాత ఎన్నికల కమిషన్ సమీక్షా సమావేశం జరుపుతుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో హింస మరియు బెదిరింపులకు తావు లేకుండా ఎన్నికలు జరిగేలా చూడటమే తమ ప్రధాన లక్ష్యమని జ్ఞానేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణపై ఇసి రెండు రోజుల

-మిగతా 2 లో

# దేశంలో గ్యాస్ కొరత

## ముంబైలో 20 శాతం హోటళ్లు, రెస్టారెంట్‌లు మూత

- యుద్ధంతో చమురు, గ్యాస్ కొరత
- వాణిజ్య సిలిండర్ సరఫరాకు అంతరాయం
- దేశవ్యాప్తంగా ఆగిపోయిన గ్యాస్ సరఫరా..
- ఢిల్లీ, ముంబై, బెంగళూరులో మరింత తీవ్రతరం
- తెలంగాణలోనూ బంద్ దిశగా హోటళ్లు
- సంక్షోభంలో మూతపడుతున్న హోటల్ ఇండస్ట్రీ

న్యూఢిల్లీ, - మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)
ఇరాన్–అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధ పరిణామాలను ప్రస్తుతం ప్రపంచం మొత్తం అనుభవిస్తోంది. దీని విస్తృత ప్రభావం ఇప్పటికే చాలా చోట్ల కనిపిస్తోంది. భారత్‌లో పెట్రోలియం, గ్యాస్ పరిస్థితి బాగానే ఉందని ప్రభుత్వం చెబుతోంది, కానీ వాణిజ్య సిలిండర్ల అందుబాటులో లేకపోవడం , గృహ సిలిండర్లపై తప్పనిసరి 25 రోజుల వారంటీ కారణంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దీనిని సైడ్ ఎఫెక్ట్ లేదా పుకారు అని పిలిచినా, గ్యాస్ సిలిండర్ గిడ్డంగుల వెలుపల ఇప్పుడు ప్రజల పొడవైన క్యూలు కనిపిస్తున్నాయి.

-మిగతా 2 లో






## పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

- వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- త్వరలో ఎంజిఎం హాస్పిటల్ ప్రారంభం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- యుద్ధ ప్రాతిపదికన అభివృద్ధి పనులు
- వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ప్రజాప్రతినిధులు
- మంత్రి పొంగులేటి సుదీర్ఘ సమీక్ష

హైదరాబాద్,- మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)
వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగాపని చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా అభివృద్ధిపై దేవాదాయ, అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ధీటుగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలన్న కృత నిశ్చయంతో వరంగల్ నగర అభివృద్ధిపై గౌరవ

-మిగతా 2 లో



## లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

- జగదంబికా పాల్ ప్రత్యేక స్పీకర్‌గా విధులు
- చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ ఎంపి జావెద్
- విపక్ష నేతను అవమానిస్తూ మాట్లాడేందుకు నిరాకరించారని ఆరోపణ
- కాంగ్రెస్ సంప్రదాయాలు పాటించడం లేదన్న కిరణ్ రిజిజు
- నెహ్రూను తిట్టేవారు ఆయనను జపిస్తున్నారంటూ ప్రియాంక ఎదురుదాడి

న్యూఢిల్లీ - మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)
లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం గురించి లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానాన్ని కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ లోక్‌సభలో మంగళవారం ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ కోసం పది గంటల సమయం కేటాయించారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. స్పీకర్ ఓం బిర్లా నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని, ఆయన అధికార పార్టీ భాష మాట్లాడుతున్నారని తీర్మానాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావెద్ ఆరోపించారు. అనంతరం అవిశ్వాస తీర్మానంపై కేంద్రమంత్రి కిరణ్ రిజిజు చర్చను ప్రారంభించారు. స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం గురించి చర్చ జరుగుతున్న సమయంలో సభను నడిపేందుకు ప్రత్యేక సభాపతిని నియమించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. సీనియర్ ఎంపీ,

-మిగతా 2 లో


## హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

### శివప్రతాప్ శుక్లాను స్వాగతించిన సిఎం

హైదరాబాద్, - మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)
తెలంగాణకు కొత్తగా నియమితులైన నూతన గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ చేరుకున్నారు. ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎం రేవంత్ తదితరులున గవర్నర్‌కు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి,

-మిగతా 2 లో





## త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

- పుతిన్‌తో గంటసేపు ఫోన్లో మాట్లాడిన ట్రంప్
- కీలక అంశాలపై చర్చించిన ట్రంప్, పుతిన్
- ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు కొనసాగుతోంది
- యుద్ధం ముగింపుపై ట్రంప్ విరుద్ధ ప్రకటన
- అమెరికా అన్నివిధాలా గెలించిందని వెల్లడి
- ఇరాన్ పెద్ద తప్పు చేసిందని ట్రంప్ వ్యాఖ్యలు

వాషింగ్టన్,- మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)
పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడారు. వారిద్దరూ దాదాపు గంటసేపు ఫోన్‌లో కీలక అంశాలపై చర్చించారు. అమెరికా–ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించేందుకు పుతిన్ కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు క్రెమ్లిన్ వెల్లడించింది. వాషింగ్టన్ చొరవతో జరిగిన ఈ చర్చల్లో యుద్ధాన్ని దౌత్యమార్గాల ద్వారా

-మిగతా 2 లో

## ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం

- రంగానాయక్ సాగర్‌పై ఎందుకీ తాత్సారం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్ - మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)
రాజన్న సిరిసిల్ల జిల్లాలో రంగనాయక్ సాగర్ కెనాల్ పనులు పూర్తి చేయాలంటూ నిరసనకు దిగిన రైతులను అరెస్ట్ చేయడాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ ఖండించారు. సమస్యలపై ఆందోళన చేస్తే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నించారు. ఇదేనా ప్రజాప్రభుత్వం తీరు అంటూ విమర్శలు గుప్పించారు. మంగళవారం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రైతులు నిరసన చేస్తే వారిని అరెస్ట్ చేస్తారా అంటూ మండిపడ్డారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్,

-మిగతా 2 లో



# పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం

మొదటి తరువాయి

హతమార్చాం. “ అని పోస్టు చేసింది. మరోవైపు, ఇరాన్ సుప్రీం లీడర్ సైనిక కార్యాలయ కొత్త అధిపతి అబు అల్ ఖాసిం బాబాయాన్‌ను కూడా హతమార్చినట్లు మరో పోస్టులో ఐడీఎఫ్ తెలిపింది. ఆపరేషన్ రోరింగ్ లయన్‌లో భాగంగా ఈ మెరుపు దాడి జరిగిందని పేర్కొంది. మరోవైపు, గల్ఫ్ ప్రాంతంలోనూ యుద్ధం మరింత తీవ్రమవుతోంది. ఈ క్రమంలో సౌదీ ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరం వైపు ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని అడ్డగించి నాశనం చేశామని సౌదీ అరేబియా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు. దేశ రాజధాని నగరం రియాద్‌లో ప్రయోగించిన రెండు డ్రోన్‌లను తమ దళాలు కూల్చివేసినట్లు పేర్కొన్నారు.వాషింగ్టన్‌తో దౌత్య చర్చలలో తిరిగి పాల్గొనే అవకాశాన్ని తోసిపుచ్చారు. అమెరికాతో చర్చలు జరపడం అనే ప్రశ్న మరోసారి తలెత్తుతుందని తాను అనుకోవట్లేదని తెలిపారు. ఎందుకంటే అమెరికాతో చర్చలు తమకు చేదు అనుభవాన్ని మిగిల్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ న్యూస్ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. టెహ్రాన్ శత్రువులను ఎదుర్కోవడానికి నిమగ్నమై ఉందని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి స్పష్టం చేశారు. “మేము గతేడాది జూన్‌లో అమెరికాతో చర్చలు జరిపాం. చర్చల మధ్యలో అమెరికా మాపై దాడి చేసింది. ఈ ఏడాది మళ్లీ చర్చలు ప్రారంభించాం. మాపై దాడి చేయాలనే ఉద్దేశ్యం లేదని వారు మాకు హామీ ఇచ్చారు. ఇరాన్‌తో అణు సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకుంటామని, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం కనుగొంటామని అన్నారు. దౌత్యపరమైన పురోగతి లభించేటప్పటికే ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా కలిసి దాడులకు దిగాయి. కాబట్టి అమెరికాతో చర్చలు ఇకపై మా అజెండాలో లేవు. “ అని సయ్యద్ అబ్బాస్ స్పష్టం చేశారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మోజ్తాబా ఖమేనీ ఎంపిక కావడంపైనా సయ్యద్ అబ్బాస్ స్పందించారు. ఈ నియామకాన్ని ఒక రకమైన స్థిరత్వానికి సంకేతంగా అభివర్ణించారు. కొత్త నాయకుడి నిర్దిష్ట విధాన వైఖరి సకాలంలో వెల్లడిస్తారని తెలిపారు. ఈ యుద్ధంలో అమెరికా, ఇజ్రాయెల్ విఫలమయ్యాయని అన్నారు. “వాస్తవానికి ఇజ్రాయెల్, అమెరికా కొన్ని లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నించాయి. అందులో కొన్నింటిని సాధించాయి. రెండు– మూడు రోజుల్లో ఇరాన్‌లో పాలనా మార్పును తీసుకురావొచ్చని అనుకున్నారు. యుద్ధంలో వేగంగా విజయం సాధించవచ్చని భావించారు. కానీ వారు విఫలమయ్యారు. ప్రపంచ ఇంధన సరఫరాల అంతరాయం, చమురు ధరలు పెరగడంలో మా తప్పు లేదు. అది మా ప్లాన్ కూడా కాదు. చమురు ఉత్పత్తి, రవాణా మందగించింది. ఇజ్రాయెల్, అమెరికా మాపై చేసిన దాడులు, దురాక్రమణ కారణంగానే అది జరిగింది. ట్యాంకర్లు, ఓడలు హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లడానికి భయపడుతున్నాయి. మేము ఆ జలసంధిని మూసివేయలేదు.” అన్నారు. ఇరాన్ రాజకీయ భవిష్యత్తు పూర్తిగా ఆ దేశ ప్రజల చేతుల్లోనే ఉందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్? నెతన్యాహు అన్నారు. ఇరాన్? ప్రజలపై రుద్దబడిన నిరంకుశ పాలనను అంతం చేయాలన్నదే తమ ఆకాంక్ష అని, అయితే అది ఆ దేశ ప్రజల పోరాటం ద్వారానే సాధ్యమని స్పష్టం చేశారు. మంగళవారం నేషనల్? హెల్త్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్? సెంటర్?ను సందర్శించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.”నిరంకుశత్వ సంకెళ్లను తెంచుకునే శక్తిని ఇరాన్ ప్రజలకు కల్పించాలన్నదే మా ఆకాంక్ష. అయితే అంతిమంగా అది ఆ దేశ ప్రజల నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. ఇజ్రాయెల్ ఇప్పటి వరకు చేపట్టిన సైనిక చర్యల వల్ల ఇరాన్ పాలక వ్యవస్థ పూర్తిగా బలహీనపడింది. మేము ఇక్కడితో ఆగము. మా సైనిక చర్యలు ఇంకా కొనసాగుతాయి. మేము ఇరాన్ ప్రజలతో కలిసి విజయం సాధిస్తే, అది ప్రాంతీయంగా శాశ్వతమైన మార్పునకు దారితీస్తుందని అన్నారు. ఇజ్రాయెల్ ఆరోగ్య శాఖా మంత్రి హైమ్ కాట్జ్?తో కలిసి ‘ నేషనల్ హెల్త్ కమాండ్ సెంటర్?ను నెతన్యాహు సందర్శించిన ఆయనకు, ఆపరేషన్ రోరింగ్ లయన్?లో భాగంగా చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆరోగ్య శాఖ డైరెక్టర్? జనరల్ మోషే బార్ సిమాన్ టోవ్ వివరించారు.మరోవైపు యుద్ధం ముగింపు దశకు వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనను ఇరాన్ తోసిపుచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్?ల్లోని లక్ష్యాలపై దాడులను ఎప్పుడు ముగించాలో నిర్ణయించే ఏకైక అధికారం తమకే ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. “యుద్ధం ఎప్పుడు ముగియాలో మేము నిర్ణయిస్తాం. ప్రాంతీయ సమీకరణాలు, భవిష్యత్ స్థితిగతులు ఇప్పుడు మా సాయుధ దళాల చేతిలో ఉన్నాయి. అమెరికా దళాలు ఈ యుద్ధాన్ని ముగించలేవు” అని ఐఆర్?జీసీ ఘాటు వ్యాఖ్యలు చేసింది. అంతేకాదు గతంలో ఎదుర్కొన్న ఘోర పరాజయాలను కప్పిపుచ్చుకోవడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? కుట్రలు, మోసపూరిత మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించింది. ఇంతకు ముందు డొనాల్డ్ ట్రంప్ పశ్చిమాసియా ఉద్రిక్తతల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం చాలా వరకు పూర్తైందని, గతంలో అంచనా వేసిన దానికంటే త్వరగా (నాలుగైదు వారాల్లోగా) యుద్ధం ముగిస్తుందని పేర్కొన్నారు. ఇరాన్‌కు ఇప్పుడు నేవీ, ఎయిర్‌ఫోర్స్, కమ్యూనికేషన్ వ్యవస్థలు లేవని, వారి క్షిపణులు సర్వనాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. కానీ, కొన్ని గంటల తర్వాత ట్రంప్ తన మాట మార్చారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ‘ఇరాన్‌తో చేస్తున్న యుద్ధంలో అమెరికా అన్ని విధాలా పై చేయి సాధించిందని, కానీ ఇంకా పూర్తి స్థాయిలో గెలవలేదని చెప్పుకొచ్చారు.

# దేశంలో గ్యాస్ కొరత

మొదటి తరువాయి

రాజధాని బెంగళూరు వాణిజ్య గ్యాస్ సిలిండర్ల కొరతను ఎదుర్కొంటోంది. నగరంలోని ఆహార పరిశ్రమతో పాటు, రోజూ బయట భోజనం చేసే వారు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ నగరం అంతటా హోటళ్ళు రేపటి నుంచి మూసివేస్తున్నట్టు ప్రకటించింది. సిలిండర్లు ప్రస్తుతం స్టాక్‌లో ఉన్నందున కొన్ని హోటళ్ళు ఈరోజు తెరిచి ఉన్నాయి. స్టాక్ అయిపోయిన తర్వాత, గ్యాస్ సరఫరా లేకపోవడం వల్ల హోటళ్ళు మూసివేస్తున్నారు. చాలా ప్రధాన హోటళ్లలో కొన్ని గంటల సరఫరా మాత్రమే మిగిలి ఉంది. రాబోయే మూడు రోజులు గ్యాస్ కొరత కొనసాగితే, ముంబైలోని 50% హోటళ్ళు మూతపడే అవకాశం ఉందని హోటల్ నిర్వాహకులు చెబుతున్నారు. ముంబైలోని డోంగ్రి ప్రాంతంలోని అన్ని హోటళ్ళు మూసివేశారు. ఢిల్లీలోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలోని గిడ్డంగిలో ఖాళీ వాణిజ్య సిలిండర్లు పడి ఉన్నాయి. గత రెండు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు. వాణిజ్య సిలిండర్లు ప్రస్తుతం రావని పై వారికి సమాచారం ఇచ్చామని ఇన్‌ఛార్జ్, మేనేజర్ చెబుతున్నారు. “డొమస్టిక్ బుకింగ్‌లు మాత్రమే సరఫరా అవుతున్నాయి. హోటల్ యజమానులు వస్తున్నారు, కానీ వద్ద సిలిండర్లు లేవు. మేము ప్రతిరోజూ 60 నుంచి 70 వాణిజ్య సిలిండర్లను సరఫరా చేసేవాళ్ళం, కానీ గత రెండు రోజులుగా స్టాక్ లేదని మేనేజర్ చెబుతున్నారు. ఖాళీ వాణిజ్య సిలిండర్లు ఇక్కడ పడి ఉన్నాయి. నిండినవి రాకపోతే అవి ఇక్కడే ఖాళీగా పడి ఉంటాయి.” గ్యాస్ కొరత లక్నోలో కూడా ఉంది. గ్యాస్ ఏజెన్సీల ముందు పెద్ద ఎత్తున జనం క్యూలు కడుతున్నారు, కానీ గ్యాస్ సరఫరాలు అందడం లేదు. కొత్త గ్యాస్ బుకింగ్‌లు ఇప్పుడు ఆగిపోయాయని ప్రజలు చెబుతున్నారు. కొంతమందికి ఒక నెల క్రితం గ్యాస్ బుకింగ్‌లు ఉన్నాయని, మరికొందరు రెండు నెలల క్రితం గ్యాస్ బుకింగ్‌లు చేశారని, ఇప్పుడు కొత్త గ్యాస్ బుకింగ్‌లు ఐుాజ నంబర్‌ను చూపించడం లేదని చెబుతున్నారు. చండీగఢ్‌లోని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ గిడ్డంగిలో పెద్ద సంఖ్యలో వాణిజ్య గ్యాస్ సిలిండర్లు కనిపిస్తున్నాయి. సిబ్బంది చెప్పిన వివరాలు చూస్తే, గత నాలుగు రోజులుగా వాణిజ్య సిలిండర్ల సరఫరా లేదు, దీని కారణంగా వస్తున్న సిలిండర్లను ఇక్కడ ఉంచుతున్నారు. ఉద్యోగి సోను ప్రకారం, హోటల్, రెస్టారెంట్ యజమానులు సిలిండర్ల గురించి అడుగుతున్నారు. కానీ మా దగ్గర సిలిండర్లు అందుబాటులో లేవు. అతని ప్రకారం, దేశీయ గ్యాస్ సరఫరా కూడా సగానికి తగ్గించారు.మధ్యప్రదేశ్‌లో కూడా వాణిజ్య గ్యాస్ సిలిండర్లను నిషేధించారు. రాజధాని భోపాల్‌లోని హోటళ్ల యజమానులు వాటిని పొందలేకపోతున్నారు. నిన్న సాయంత్రం నుంచి, భోపాల్‌లోని రెస్టారెంట్లు, హోటళ్లు, దుకాణాలకు సామాగ్రి అందలేదు. పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు భారతీయ వంటగదిపై, ముఖ్యంగా హోటల్ రంగంపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇరాన్ వివాదం కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసు దెబ్బతినడంతో దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ కొరత మొదలైంది. దేశవ్యాప్తంగా హోటల్స్ మూతపడుతున్నాయి. నిత్యం కస్టమర్లతో కిటకిటలాడే హోటల్స్ తయారీని పరిమితం చేసుకుంటున్నాయి. గ్యాస్ లేకపోవడంతో వంటలు చేయలేక, హోటల్ యాజమాన్యాలు తమ కస్టమర్లకు కేవలం కుర్మా, సాంబార్ వంటి ముందే సిద్ధం చేసిన పదార్థాలను మాత్రమే వడ్డిస్తున్నాయి. నేటికి ఎలాగోలా సర్దుబాటు చేశాంకానీ, రేపటి నుంచి గ్యాస్ లేకపోతే హోటల్ నడపడం అసాధ్యం అని హోటల్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్క హోటల్ పరిస్థితి మాత్రమే కాదు దేశవ్యాప్తంగా వందలాది హోటళ్లు ఇదే కారణంతో మూతపడే దిశగా వెళ్తున్నాయి. గల్ఫ్ దేశాల నుండి రావాల్సిన గ్యాస్ నిలిచిపోవడంతో బల్క్ సరఫరాపై ఆధారపడే కమర్షియల్ హోటల్ రంగం కుప్పకూలుతోంది. భారతదేశం తన ఎల్‌పీజీ అవసరాలలో దాదాపు 40 నుంచి 45 శాతం వరకు దిగుమతులపైనే ఆధారపడుతోంది. ఇందులో సింహభాగం ఇరాన్, యూఏఈ, కతార్ వంటి దేశాల నుంచే వస్తుంది. హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతల వల్ల సరఫరా నిలిచిపోవడంతో, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కోటాపై తీవ్రమైన ఆంక్షలు విధించారు. హోటల్ అసోసియేషన్లు వెల్లడిస్తున్న సమాచారం ప్రకారం, మెట్రో నగరాల్లోని చిన్న, మధ్యతరహా హోటళ్లు గ్యాస్ అందక సగానికి పైగా మెనూని తగ్గించేశాయి. మరికొన్ని చోట్ల కట్టెల పొయ్యిలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సంక్షోభం కేవలం వంట గ్యాస్ కొరతకే పరిమితం కాకుండా, ధరల పెరుగుదలకు కూడా దారితీస్తోంది. అందుబాటులో ఉన్న కొద్దిపాటి గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్‌లో భారీ ధరలకు విక్రయిస్తుండటంతో హోటల్ నిర్వాహకులపై ఆర్థిక భారం పెరుగుతోంది. ఇది చివరకు సామాన్యుడి కంచంపై ప్రభావం చూపుతోంది. హోటళ్లలో టిఫిన్, భోజనాల ధరలు ఇప్పటికే 20% వరకు పెరిగాయి. యుద్ధం గనుక సుదీర్ఘకాలం కొనసాగితే, విమానయాన, రవాణా రంగాల తర్వాత అత్యంత దెబ్బతినేది హోటల్, క్యాటరింగ్ రంగమేనని ఆర్థిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గ్యాస్ నిల్వలను సమకూర్చుకునే ప్రయత్నం చేస్తున్నప్పటికీ, డిమాండ్‌కు సరిపడా సరఫరా లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. చెన్నై నుంచి ఢిల్లీ వరకు ప్రతి వీధిలోని హోటల్ యజమాని ఇప్పుడు యుద్ధం ఎప్పుడు ఆగుతుందా అని ఆకాశం వైపు చూస్తున్నారు. గ్యాస్ సిలిండర్ రాక ఆగిపోతే, వేలమంది కార్మికుల ఉపాధి దెబ్బతినడమే కాకుండా, దేశీయ ఆహార రంగం సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో గ్యాస్ కొరతపై డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి స్పందించారు. మన రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎల్పీజీ కొరత వచ్చే అవకాశం లేదని, పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఇబ్బందులు ఎదురవకుండా మాత్రమే కేంద్రం అప్రమత్తమైందని తెలిపారు. గృహ వినియోగదారులకు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. కాగా ఇప్పటికే వ్యాపార, హోటల్స్‌కు సిలిండర్లను నిలుపుదల చేస్తూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి.డిస్ట్రిబ్యూటర్ల నుంచి 19 కిలోల వాణిజ్య సిలిండర్ల సరఫరా దాదాపు ఆగిపోయింది. హాస్టళ్లకు, ఆస్పత్రులు లాంటి అత్యవసర విభాగాలకు ఎస్మా నుంచి మినహాయింపును ఇచ్చారు. గ్యాస్ సరఫరా విషయంలో కొన్ని విభాగాలకు పరిమితులు విధించారు. యుద్ధం కారణంగా సరిపడినంత గ్యాస్ సరఫరా లేకపోవడంపై ఉన్నత స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశారు. అందుబాటులో ఉన్న గ్యాస్ ఏయే రంగాలకు సరఫరా చేయాలన్న దానిపై అధ్యయనం చేస్తున్నారు. కమిటీ సిఫారసుల మేరకు ఆయిల్ కంపెనీలు గ్యాస్ సరఫరాను కొనసాగించనున్నాయి. గృహ వినియోగదారులు గ్యాస్‌ను పొదుపుగా వాడుకోవాలని, అవకాశం ఉన్నంత వరకు ఇండక్షన్ స్టవ్ లాంటి వాటిని వాడుకోవాలని అధికారులు సూచించారు.

# త్వరలోనే ఇరాన్ యుద్ధం ముగింపు

మొదటి తరువాయి

పరిష్కరించుకోటంపై ఇరువురు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలిపింది. ఉక్రెయిన్ యుద్ధం, వెనెజువెలా అంశాలు కూడా ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చినట్లు క్రెమ్లిన్ తెలిపింది. ఈ చర్చలు యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు రష్యా తెలిపింది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం చాలా వరకు పూర్తైందని, గతంలో అంచనా వేసిన నాలుగైదు వారాల కన్నా ముందే ముగిసిపోతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్నారు. ఇరాన్‌కు ఇప్పుడు నేవీ, ఎయిర్‌ఫోర్స్, కమ్యూనికేషన్లు లేవని, వారి క్షిపణులు చెల్లాచెదురుగా పడుతున్నాయని తెలిపారు. ఆసియాకప్‌లో పాల్గొన్న ఇరాన్ మహిళా ఫుట్‌బాల్ జట్టును స్వదేశానికి పంపవద్దని ఆస్ట్రేలియాను కోరారు. వారికి అక్కడే ఆశ్రయం కల్పించాలని సూచించారు. లేకుంటే అమెరికా వారిని చేరదీస్తుందని ట్రంప్ అన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీని ఎంపిక చేయడంపై ట్రంప్ విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో ఇరాన్ పెద్ద తప్పు చేసిందన్నారు. మొజ్తబా ఎంతకాలం పదవిలో కొనసాగుతారో తెలియదని, ఐతే ఆయన ఎంపిక సరైన నిర్ణయం కాదని తాను భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. తన మనసులో మొజ్తబా ఖమేనీకి బదులుగా మరొకరు ఉన్నారని వివరించారు. అణు కార్యక్రమాలు, క్షిపణి పరీక్షలు ఆపాలన్న అమెరికా డిమాండ్‌ను అంగీకరించకుంటే మొజ్తబాను లక్ష్యంగా చేసుకోవడానికి వెనుకాడబోమని ట్రంప్ తన సన్నిహితుల్తో అన్నట్లు అమెరికా మీడియా తెలిపింది. అటు ఇరాన్ చమురు క్షేత్రాలను ఆధీనంలోకి తీసుకోవడం గురించి ఇప్పుడే మాట్లాడితే తొందరపాటు అవుతుందన్నారు.మరోవైపు ఇంధన ధరలు నియంత్రించే క్రమంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. కొన్ని రకాల చమురు ఆంక్షలను తొలగించనున్నట్లు వెల్లడించారు. యుద్ధం నేపథ్యంలో ముడి చమురు ధరలు పెరగకుండా, నిరంతర సరఫరా కొనసాగడానికి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ట్రంప్ వివరించారు. ‘మేము కొన్ని దేశాలపై ఆంక్షలు విధించాం. పరిస్థితి సాధారణ స్థితికి వస్తే మేము ఆ ఆంక్షలు తొలగిస్తాం’ అని చెప్పారు. అయితే, దీనికి సంబంధించి పూర్తి వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు. ఈ సందర్భంగా హార్మూజ్ జలసంధి మీదుగా వెళ్లే చమురు ట్యాంకర్లకు తమ నౌకాదళాలు, భాగస్వాములు కలిసి రక్షణ కల్పిస్తాయని ట్రంప్? పేర్కొన్నారు. సైనిక చర్య చేపడితే చమురు ధరలు పెరుగుతాయని తనకు ముందే తెలుసని, అయితే, ఇరాన్ అణు క్షిపణులు సమకూర్చుకోకూడదనే తాను ఈ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇక, చమురు సరఫరాను అడ్డుకునేందుకు ఇరాన్ ప్రయత్నిస్తే దానిపై భీకర దాడి చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ‘ఇరాన్ ప్రభుత్వం ప్రపంచాన్ని ఇబ్బందిపెట్టేందుకు చమురు రవాణాను అడ్డుకోవడానికి ప్రయత్నించడాన్ని నేను అస్సలు సహించను. ఒకవేళ వారు అలా చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు’ అని ట్రంప్ వెల్లడించారు. మరోవైపు ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం ముగింపు విషయంపై ట్రంప్ విరుద్ధ ప్రకటనలు చేశారు. యుద్ధం చివరిదశకు చేరుకుందని, అమెరికా– ఇజ్రాయెల్ సంయుక్తంగా చేపట్టిన ఈ సైనిక చర్య చాలావరకు పూర్తయ్యిందని చెప్పారు. కానీ, కొన్ని గంటల తర్వాత జరిగిన మరో కార్యక్రమంలో ఇదే విషయంపై ట్రంప్ మరోరకంగా స్పందించారు. ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా అన్నివిధాలా గెలిచిందని, కానీ ఇంకా తగినంత గెలవలేదని చెప్పుకొచ్చారు. ఇరాన్ పూర్తిగా ఓడిపోయే వరకు యుద్ధం కొనసాగుతోందని స్పష్టం చేశారు.

## బెంగాల్లో ప్రశాంతంగా
# ఎన్నికల నిర్వహణ

మొదటి తరువాయి

పాటు సమీక్ష సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని చట్ట అమలు సంస్థలు భయం లేదా పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఓటింగ్ శాతం అధికంగా ఉందని, ఓటర్లు మరియు ప్రజలు రాజ్యాంగాన్ని గౌరవిస్తారని అన్నారు. శాంతియుతంగా, స్వేచ్ఛాయుతమైన వాతవారణంలో పోలింగ్ జరిగేలా చూడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కాగా, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించేందుకు వచ్చిన సీఈసీకి మంగళవారంనాడు కూడా నిరసనల సెగ తప్పలేదు. మంగళవారం ఉదయం దక్షిణెశ్వర్ కాళి ఆలయాన్ని సందర్శించేందుకు ఆయన వచ్చినప్పుడు కొందరు నల్లజెండాలతో నిరసన తెలుపుతూ 'గో బ్యాక్' నినాదాలు చేశారు. ఆదివారం రాత్రి సీఈసీ రాక సందర్భంగా నేతాజి సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం బయట కూడా ఇలాంటి నిరసన ప్రదర్శనలు చేటుచేసుకున్నాయి. ఎస్ఐఆర్ పక్రియ అనంతరం విడుదల చేసిన ఓటర్ల తుదిజాబితా నుంచి పక్షపాత ధోరణితో పెద్దఎత్తున పేర్లు తొలగించారని నిరసన ప్రదర్శకులు ఆరోపిస్తున్నారు.

# పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

మొదటి తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల అమలులో వేగం పెంచాలని ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. హైదరాబాద్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టిన వివిధ ప్రగతి పనులు వచ్చే జూన్ 2వ తేదీ కల్లా పూర్తి కావాలని, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభించేందుకు నిర్విరామంగా పనిచేయాలని సూచించారు. భద్రకాళి ఆలయ అభివృద్ధి పనులు, భద్రకాళి చెరువు డీ సిల్టేషన్ అంశాలకు సంబంధించి ఆలయ మాడవీధులలో కృష్ణశిలతో నిర్మాణం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రకాళి చెరువు హెడ్ రెగ్యులేటర్ వద్ద ఇన్ ఫాల్ అవుట్ ఫాల్ విషయంలో భూ సేకరణను వేగవంతం చేయాలన్నారు. గత ప్రభుత్వం ఆర్బాటంగా శంకుస్థాపన చేసి గాలికి వదిలేసిన వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేశామని జూన్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు ఈ ఆసుపత్రి నిర్మాణ పనులు, ఆసుపత్రి సామగ్రి ఏర్పాటు, డాక్టర్ల నుంచి మొత్తం సిబ్బంది నియామకానికి సత్వరమే కార్యాచరణను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డుకు అదేవిధంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భూసేకరణను వేగవంతం చేయాలన్నారు. వరంగల్ పట్టణంలో 5,257 కోట్ల రూపాయిలతో చేపట్టే భూ గర్భ డ్రైనేజీ పనులకు సంబంధించి వెంటనే టెండర్ పక్రియను పూర్తి చేసి వచ్చేనెలలో పనులను ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న 2 బిహెచ్‌కే ఇండ్లకు ఈనెల 31లోగా లబ్దిదారులను ఎంపిక చేసి కేటాయించాలని సూచించారు. 2బిహెచ్‌కే కాలనీల్లోకరెంట్, డ్రైనేజ్, తాగునీరు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను ఆనాటి ప్రభుత్వం విస్మరించిందని తక్షణమే ఆయా కాలనీల్లో కనీస వసతుల ఏర్పాటు చేయాలని ఇందుకు అవసరమైన బ్జడెట్ ప్రతపాదనలు పంపిస్తే నిధుల మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాగరాజు, నాయిని రాజేందర్, శాసనమండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హన్మకొండ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చేరుకున్న కొత్త గవర్నర్

మొదటి తరువాయి

ఇతర ఉన్నతాధికారులు గవర్నర్‌కు స్వాగతం పలికి వారిలో ఉన్నారు. అనంతరం గవర్నర్ నేరుగా లోక్‌భవన్ చేరుకున్నారు.

# లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లపై అవిశ్వాసం

మొదటి తరువాయి

చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను నియమించింది. ఆయన నేతృత్వంలో ప్రస్తుతం స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టారు. ప్రతిపక్షాల తరపున కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ.. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందం సహా పలు అంశాలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి మాట్లాడేందుకు యత్నించారని, కానీ స్పీకర్ అనుమతినివ్వలేదని అన్నారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి లోక్‌సభలో సుమారు 200మంది సభ్యులున్నప్పటికీ.. డిప్యూటీ స్పీకర్ లేరని అన్నారు. డిప్యూటీ స్పీకర్ లేకుండా సభ ఎలా నడుస్తుందో దేశ ప్రజలు చూడాలని అన్నారు. మైక్‌ని కూడా ఆయుధంగా వినియోగి స్తున్నారని అన్నారు. ఎన్‌డిఎ సభ్యులకు మాట్లాడేందుకు అనుమతినిస్తున్నారని, కానీ ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు మైక్‌ని ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో హుందాగా మెలగడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ఈ క్రమంలో గతంలో ప్రధాని మోదీని రాహుల్ ఆలింగనం చేసుకున్న ఘటనను ప్రస్తావించారు. ప్రధాని మోదీ దగ్గరకు వచ్చిన రాహుల్.. ఆలింగనం చేసుకొని వెళ్లి తన సీట్లో కూర్చున్నారు. అనంతరం తోటి ఎంపీలను చూసుకుంటూ కళ్లు ఎగరవేశారు. అటువంటి నేతను ఎప్పుడూ చూడలేదు‘ అని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గతంలో నెహ్రూ చెప్పిన నాటి స్పీకర్ జీవీ మావలాంకర్‌ను సమర్థిస్తూ మాటలను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. దీనిపై దీటుగా స్పందించిన ప్రియాంకా గాంధీ.. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.రిజిజు విమర్శలను ఎంపీ ప్రియాంకా గాంధీ తిప్పికొట్టారు. విపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పే విషయాలను అధికార పక్షం జీర్ణించుకోలేక పోతోందన్నారు. గడిచిన 12 ఏళ్లలో ప్రభుత్వానికి దీటుగా నిలిచిన వ్యక్తి రాహుల్ ఒక్కరేనని అన్నారు. నెహ్రూను ఎప్పుడూ విమర్శించే వాళ్లు అకస్మాత్తుగా ఆయన్ను ప్రశంసించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందుకే తనకు నవ్వు వస్తోందన్నారు. నిరంతరం నెహ్రూను ఆడిపోసుకుంటున్న వారు ఆయన గురించి మాట్లాడంతో నవ్వు ఆపుకోలేక పోయానని అన్నారు. అయితే, ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సభలో లేని సమయంలో ఈ చర్చ జరిగింది. ఆ సమయంలో స్పీకర్ స్థానంలో టిడిపికి చెందిన తెన్నేటి కృష్ణప్రసాద్ ఉన్నారు.

# ఆందోళన చేస్తున్న రైతుల అరెస్ట్ దుర్మార్గం

మొదటి తరువాయి

తంగళ్లపల్లి మండలానికి నీళ్లిచ్చే కాలువ పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని కేంద్రమంత్రి ప్రశ్నించారు. రూ.3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా పనులు ఎందుకు ప్రారంభించలేదని అడిగారు. కాలువ పనులు పూర్తి చేసి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నన్నాళ్లు రంగనాయక్ సాగర్ ద్వారా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ రైతు ద్రోహి అని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాల వల్ల రైతులు వరుసగా పంటలు నష్టపోతున్నారని కేంద్రమంత్రి అన్నారు. తక్షణమే పనులు ప్రారంభించకపోతే ఆయా ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. న్యాయం చేయాలని అడిగిన రైతులను అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపీ సహా పార్టీ నాయకులను స్టేషన్‌కు తరలించడం అక్రమమని కేంద్రమంత్రి తీవ్రంగా మండిపడ్డారు. రైతులపై కేసులు నమోదు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తక్షణమే రైతులను, బీజేపీ నేతలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. రంగనాయక్ సాగర్ 11వ ప్యాకేజీ నుంచి ఎల్ఎం 4, ఎల్ఎం 6 ద్వారా కాలువ పనులను పూర్తి చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

నేటి దర్శిని
WWW.NETIDARSHINI.COM
RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
సత్య శోధనే మా లక్ష్యం

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం



**హైదరాబాద్, మార్చి 10 (నేటి దర్శిని):** తెలంగాణ చేనేత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం ప్రతినిధి బృందం రాష్ట్ర హ్యాండ్‌లూమ్, టెక్స్టైల్ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును వారి నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించింది.సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు (మాజీ ఎమ్మెల్సీ) నాయకత్వంలో రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి ముషం నరహరి, ఉపాధ్యక్షులు వర్కాల చంద్రశేఖర్ తదితరులు మంత్రిని కలిసి చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. చేనేత కార్మికుల ఋణమాఫీకి సంబంధించి రూ.16.27 లక్షలు ప్రభుత్వం నుంచి వచ్చాయని, కానీ బ్యాంకుల్లో ఫైళ్లు లేవని అధికారులు చెబుతున్నారని ప్రతినిధులు పేర్కొన్నారు. బ్యాంకులు ఇచ్చిన లేఖలను ఆధారంగా తీసుకుని అధికారులు వెంటనే ఋణమాఫీ అమలు చేయాలని కోరారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం రెండు నెలల డిపాజిట్ చేసినప్పటికీ తరువాత నెలలుగా చెల్లింపులు చేయలేదని, చేనేత కార్మికులు మాత్రం నెలవారీగా తమ వంతు చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వాటా మొత్తాన్ని వెంటనే కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అమలులో ఉన్న యార్న్ సబ్సిడీ స్థానంలో ప్రకటించిన నేతన్న భరోసా పథకం ఇప్పటివరకు అమలు కాలేదని, ప్రతి చేనేత కార్మికుడికి రూ.2000, అనుబంధ కార్మికులకు ఇద్దరికీ రూ.500 చొప్పున అందేలా వెంటనే అమలు చేయాలని కోరారు. నేతన్న భీమా పథకంలో 59 సంవత్సరాల లోపు వారికి ఇన్సూరెన్స్ ఉన్నప్పటికీ, 59 ఏళ్లు దాటిన వారికి ఇవ్వాల్సిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా టెస్కో వద్ద నిధుల లేమితో ఏడాదిన్నరగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. షరతులు లేకుండా ఆ సహాయం వెంటనే అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన ఐసీసీ హెల్త్ ఇన్సూరెన్స్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని, అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలకు టెస్కో ద్వారా చేనేత వస్త్రాల కొనుగోలు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణాలను మాఫీ చేయడం, సంఘాల ఎన్నికలు నిర్వహించడం, చేనేత కార్మికులకు హౌస్ కమ్ వర్క్ షెడ్‌లను ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరు చేయడం వంటి డిమాండ్లను వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రతి చేనేత కార్మికుడికి పెట్టుబడి సాయంగా వడ్డీ లేని రూ.5 లక్షల రుణం ఇవ్వాలని కూడా కోరారు. గద్వాల్ జిల్లా రాజోలి, నల్లగొండ జిల్లా చండూర్, నకిరేకల్ ప్రాంతాల్లో వర్షాకాలంలో మగ్గం గుంటల్లోకి నీరు చేరి ఇబ్బందులు పడుతున్న కార్మికులకు స్టాండ్ మగ్గాలు ఇవ్వాలని కోరారు. చేనేత వస్త్రాలకు డూప్లికేట్లను అరికట్టి, నిల్వ ఉన్న వస్త్రాలను టెస్కో కొనుగోలు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు.

# హుజురాబాద్‌లో "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" పాట ఆవిష్కరణ

- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గోనెల సమ్మన్న ముదిరాజ్ పాటకు ప్రశంసలు



**కరీంనగర్, మార్చి10 (నేటి దర్శిని ప్రతినిధి):** ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రచించబడిన ప్రత్యేక గీతాన్ని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఆయన కార్యాలయంలో నిర్వహించారు.కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కవి, గాయకుడు మరియు టీపీసీసీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్ రచించి, స్వయంగా ఆలపించిన "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" పాటను ప్రణవ్ బాబు తన చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి గోనెల సమ్మన్న ముదిరాజ్ అద్భుతంగా పాట రూపంలో వ్యక్తపరిచారని తెలిపారు. ఆయన రచనను అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, కోశాధికారి (సింగర్) తాటిపల్లి జంపన్న, మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేకల ఎల్లారెడ్డి, వీణవంక మండల ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పల్లేర్ల కిరణ్ గుప్తా, వీణవంక మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పోలీస్ స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం సమర్థంగా అమలు చేయాలి: డాక్టర్ చంటి ముదిరాజ్

- సమాచార హక్కు చట్టం అమలుపై డీజీపీని కలిసిన సాధన కమిటీ ప్రతినిధులు



**హైదరాబాద్, మార్చి 10 (నేటి దర్శిని):** సమాచార హక్కు చట్టం2005ను తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో సమర్థవంతంగా అమలు చేసి, పౌరులు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులో అందించేలా చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రతినిధులు రాష్ట్ర డీజీపీ బి. శివధర్ రెడ్డిని కోరారు. జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో డీజీపీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం ప్రభుత్వ పాలనలో పారదర్శకతను మరియు జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 2005లో అమలులోకి వచ్చిన ఈ చట్టం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పనితీరును తెలుసుకునే హక్కు కల్పించబడిందని పేర్కొన్నారు.

పన్ను చెల్లింపుదారుల డబ్బు ఎలా ఖర్చు అవుతుందో తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉందని ఆయన అన్నారు. అలాగే రేషన్ పంపిణీ, పెన్షన్లు, పౌర సేవలకు సంబంధించిన వివరాలను ప్రజలు ఈ చట్టం ద్వారా పొందగలరని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే సార్వభౌమాధికారులు కావడంతో, ప్రభుత్వ పనితీరును పర్యవేక్షించేందుకు సమాచార హక్కు చట్టం ఒక శక్తివంతమైన సాధనమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి తోట శ్రీనివాస్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ కొంగంటి రాజ్ కుమార్, రాష్ట్ర కో-కన్వీనర్ గడప కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థులకు అతిథి భోజనం

- పాఠశాల విద్యార్థులతో ఆనందం పంచుకున్న సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి దంపతులు



**హాలియా, మార్చి 10 (నేటి దర్శిని):** కొత్తపల్లి గ్రామ సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా గ్రామంలోని ఎంపీపీఎస్ మరియు జడ్పీహెచ్ఎస్ కొత్తపల్లి పాఠశాలల విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఆనందంగా సమయం గడిపి వారికి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లోక్యనాథ్ వెంకన్న, పాఠశాల బృందం, కార్యదర్శి రియాజ్, ఏపీసీ చైర్మన్ గౌతమి నరేష్, ఉప సర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోక్యనాథ్ వెంకన్న పాఠశాల తరఫున సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజలు కూడా సర్పంచ్ దంపతుల సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**మిర్యాలగూడ, మార్చి10 (నేటి దర్శిని):** సోమవారం మిర్యాలగూడ పట్టణంలో జ్యోతిబా పూలే భవనంలో, సావిత్రిబాయిపూలె వర్ధంతి సందర్భంగా బీసీ జేఏసీ కో కన్వీనర్ నర్దాసరాజు జయరాజు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి వ్యవస్థాపక కన్వీనర్ పు న్న రాములు మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి రవి కుమార్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు మి డిసినమెట్ల సైదులు, రావిరాల ప్రకాష్ నందిపాడు వార్డు పద్మశాలి సంఘం అధ్యక్షుడు, అంజయ్య గౌడ్ బీసీ నాయకులు, లింగయ్య గౌడ్ బీసీ నాయకులు, దువ్వ చంద్రశేఖర్ పద్మశాలి సంఘం నాయకులు, కొంగరి కిరణ్ పద్మశాలి సంఘం, సత్య ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో 6.34 లక్షల ఎకరాల్లో యాసంగి వరి సాగు....!



**ఉమ్మడి వరంగల్, మార్చి 10 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో యాసంగి సీజన్లో 6.34 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ తెలిపింది. గత సంవత్సరం కంటే ఈసారి అదనంగా 37 వేల ఎకరాలలో రైతులు వరి సాగు చేస్తున్నారు. వరి పొలాలకు సాగునీరు అందడం, సన్న వరి కి ప్రభుత్వం ప్రకటించడం లాంటి కారణాలతో రైతులు వరుసాగిపై ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది . వరి సాగు విస్తీర్ణం పెరగడంతోపెరగడంతో పంట దిగుబడి ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## యువ క్రికెటర్లకు ప్రేరణ



తొలిసారిగా కపిల్ దేవ్ సార్థ్యంలోని క్రికెట్ టీమ్ ప్రపంచ కప్ గెలిచిన 1983 నుంచి ఇప్పటి వరకు అనేక మార్పులు వచ్చాయి. క్రికెట్‌లో రూల్స్ మారాయి. అనేక నిబంధనలు వచ్చి పడ్డాయి. ట్వంటీ ట్వంటీ వచ్చింది. కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లు వచ్చాయి. ఇవన్నీ కూడా యువ క్రెటర్లను ఆకర్షిస్తున్నాయి. ఇలా ఎన్ని మార్పులు వస్తున్నా..భారత్ క్రికెట్ వన్నె తగ్గకుండా పోరాడుతున్న స్ఫూర్తి అభినందనీయం. అంతేకాదు.. భారత్ క్రికెట్‌లో కొత్త నీరు నిరంతరంగా ప్రవహిస్తూనే ఉంది. సచిన్ టెండూల్కర్, గంగూలీ, యువరాజ్ సింగ్, జడేజా, వీరేంద్ర సెహ్వాగ్ ఇలా ఎందరో క్రికెటర్లు మన టీమ్ పనితనాన్ని మెరుగు పర్చారు. ధోనీ, విరట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి వారు క్రికెట్ స్వరూపాన్నే మార్చేశారు. ఇక మొన్న జరిగిన టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో భారత్ మరోమారు సత్తా చాటింది. ఇందులో గమనించాల్సిన విషయం ఏమంటే సంజూ శంసన్ విశ్వరూపం. అతడి ఆటతీరు చూడగానే సమయాను కూలంగా ధోనీలా, విరాట్‌లా, రోహిత్ శర్మలా విజృంభించగల నైపుణ్యం కనిపించింది. అన్నింటికి మించి అతను చేసిన ఓ చిన్న పని భారత ఔన్నత్యాన్ని, క్రికెట్ గొప్పతనాన్ని చాటింది. ఇంగ్లడ్తో జరిగిన సెమీస్‌లో సెంచరీ మిస్ అయిన సంజూ శాంసన్ మ్యాన్ ఆఫ్‌ది మ్యా,÷–÷–గా ఎన్నికయ్యాడు. కానీ భారత్ విసిరిన 250 పైన పరుగుల ఛాలెంజ్‌లో ఇంగ్లడ్ యువ కిశోరం బెథెల్ అద్భుతంగా రాణించాడు. ఒంటరి పోరుతో సెంచరీతో భారత్‌కు వణుకు పుట్టించాడు. అతను ఔట్ కాకుండా ఉంటే...భారత్ వెనుదిరుగేదే. సంజూ శాంసన్ తనకు దక్కిన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును బెథెల్‌కు అందించారు. అతనే నిజమైన హీరో అని పొగిడారు. సంజూ చేసిన ఈ ఒక్క పనితో భారత్ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటింది. అయితే అదే సంజూను మనం గుర్తించి, జట్టులోకి తీసుకోవడం లో రాజకీయాలు ఆడామని ఒప్పుకోవాల్సిందే. ప్రతిభకు ఏదీ అడ్డం కాదని, క్రీడల్లో రాజకీయాలు ఉండరాదని మనం గుర్తించాలి. అందులే ఇలాంటి వారందరినీ స్ఫూర్తిగా యువతలో కొత్త ఆశలు చిగురింప చేశారు. క్రికెట్‌లోచోటు దక్కేది 11 మందికే అని తెలిసినా భారత యువరక్తం ఇప్పుడు లక్షల్లో శిక్షణ తీసుకుంటున్నారు. తామూ క్రికెటర్లుగా ఎదగాలనుకుంటున్నారు. ఇలాంటి వారు జాతీయ జట్టులో చోటు దక్కించుకోకున్నా, క్రికెట్‌ను నిలబడెతున్నారని తెలుసుకోవాలి. అందుకే ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ కోచింగ్ సెటర్లు వెలిశాయి. ప్రతి ఇంట్లో ఒకరు క్రికెట్ బ్యాట్ పట్టుకుని మైదానంలోకి పరుగెడుతున్నాడు. ఇది ఓ రకంగా ప్రేరణ. యువతకు స్ఫూర్తి. అటు విమెన్ క్రికెట్ అయినా, ఇటు మెన్ క్రికెట్ అయినా ప్రతి ఒక్కరూ శిక్షణకు దిగుతున్నారు. మొత్తంగా టీమిండియా వరుసగా రెండోసారి, మొత్తంగా మూడో పర్యాయం టీ20 ప్రపంచకప్‌లో చాంపియన్‌గా నిలిచింది. అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ వంటి యోధులు ఇప్పుడున్న జట్టుకు వెన్నముక గా నిలిచారు. జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌ను ముందుండి నడిపించాడు. అవసరమనుకున్న ప్రతిసారీ వికెట్ పడగొట్టి ప్రస్తుత తరంలో ప్రపంచ అత్యుత్తమ బౌలర్‌గా తనపేరును సార్థకం చేసుకున్నాడు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ ఆల్‌రౌండ్ మెరుపులతో టీమిండియా ఆధిపత్యానికి ఎదురులేక పోయింది. జట్టులోని ఆటగాళ్లంతా కలిసికట్టుగా కదంతొక్కి ప్రపంచకప్ సంగ్రామంలో భారత్ మరోమారు విశ్వవిజేతగా ఆవిర్భవించడంలో విశేషంగా దోహదపడ్డారు. సమర్థ నాయకుడిగా ముందుండి నడిపించిన సూర్యకుమార్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ విజయంతో భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన దిగ్గజాలు కపిల్ దేవ్, ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ సరసన నిలిచాడు. ప్రపంచ క్రికెట్‌లో ఆధిపత్యాన్ని చాటుకుంటున్న భారత జట్టు సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. కపిల్ డెవిల్స్, ధోనీ సేన, రోహిత్ బృందం అద్భుత విజయాలను మరిపిస్తూ.. మరో విశ్వకప్పును ఒడిసి పట్టుకుంది. న్యూజిలాండ్‌ను ఏకపక్షంగా నిలువరించిన సూర్యకుమార్ సేన యావద్భారతావని గర్వించే ప్రదర్శన కనబరచింది. రెండేళ్ల క్రితం జరిగిన టోర్నీలో టైటిల్ గెలిచిన భారత జట్టు ఈసారి ట్రోఫీ నిలబెట్టుకొని సరికొత్త చరిత్ర సృష్టించింది. మొత్తంగా మూడోసారి ఈ కప్పును దక్కించుకొని మరే జట్టుకూ సాధ్యమవని అరుదైన ఘనతను అందుకొంది. ఈ అద్భుతానికి సాక్షిగా నిలిచిన అహ్మదాబాద్ స్టేడియంలో మూడేళ్లక్రితం వన్డే ప్రపంచకప్ ఫైల్లో ఎదురైన పరాజయ భారాన్ని దించేసుకుంది. ఆతిథ్య జట్టుకు కప్పు దక్కదన్న సెంటిమెంట్‌ను పటాపంచలు చేసింది. ఇలా ఎన్నో రికార్డులపరంపరలు, మధురస్మృతులను క్రికెట్ అభిమానులకు అందించిన భారత జట్టు విజయం చిరస్మరణీయం. అహ్మదాబాద్ స్టేడియంలో పరుగులను రాబట్టడం కష్టమే అయినా, 255 పరుగుఉల కొట్టి, పటిష్టమైన న్యూజిలాండ్ జట్టును ధీకొటటిన తీరు యువ క్రికెటర్లకు స్ఫూర్తాదాయకం. క్రికెట్ అభిమానలకు విమెన్స్ డే ఆదివారం పండ గనింపింది. రెండేళ్ల క్రితం టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమిండియాలోని రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజాలాంటి కీలక ఆటగాళ్లు ఇప్పుడు జట్టులో లేరు. అయినా, ఆ సీనియర్లు లేరన్న లోటు లేకుండా యువ క్రికెటర్లు అద్భుతంగా రాణించారు. ఇదే టీమిండియా బలం అని నిరూపించారు. కొత్త రక్తం వస్తూనే ఉంటుందని నిఊపించారు. టీమిండియా ఈసారి టోర్నీ ఆసాంతం అద్భుమైన ప్రదర్శనతో ఆకట్టుకుంది. టోర్నమెంట్ మొత్తంగా సూపర్–8 దశలో దక్షిణాఫ్రికాతో పరాజయం మినహా అన్ని మ్యాచుల్లోనూ విజయదుందుభి మోగించి సత్తా చాటుకుంది. మూడుసార్లు 250కి పైగా స్కోర్లు నమోదు చేయడం మన జట్టు యువ బ్యాటర్ల సత్తాకు నిదర్శనం. ఛేదన అయినా, లక్ష్యాన్ని నిర్దేశించడంలో అయినా జట్టు రాటుదేలిందనే చెప్పాలి. ఇలాగే కొనసాగితే రేపు జరిగే అనేక పోటీల్లో విజయం మనదే అవుతుంది. ఈ చిరస్మరణీయ గెలుపులో ఆటగాళ్ల పట్టుదల, ప్రతిభకు తోడు కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఎనలేనిది.

# అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరును జాబితా నుంచి తొలగించం

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్



**న్యూఢిల్లీ – మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)** అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరును కూడా ఓటర్ జాబితా నుంచి తొలగించబోమని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం సీఈసీ బృందం పశ్చిమబెంగాల్‌లో పర్యటించింది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, అధికారులతో సమావేశాల అనంతరం జ్ఞానేశ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడటమే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యమని ఆయన చెప్పారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ఓటర్ల పేర్లు ఎప్పటికీ తొలగించబోమని స్పష్టంచేశారు. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారమే అన్ని రాష్ట్రాల్లో 'ప్రత్యేక సమగ్ర సవరణఅమలవుతుందని అన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడటం, అర్హులైన వారి పేర్లు ఆ జాబితాలో ఉండేలా చూడటమే 'సర్' బాధ్యత అని చెప్పారు. ఇక్కడ ఎన్నికలు ఎన్ని దశల్లో జరుగుతాయనేది రాష్ట్రప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో చేపట్టే చర్యలపైన ఆధారపడి ఉంటుందన్నారు. బెంగాల్ ఎన్నికల ప్రక్రియలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలని చెప్పారు. ఓటర్లపైనా, ఎన్నికల అధికారులపైనా రాజకీయ నేతలు ఎలాంటి బెదిరింపులకు పాల్పడినా సహించేది లేదని అన్నారు. పశ్చిమబెంగాల్‌లో దాదాపు 80 వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, వాటిల్లో దాదాపు 61 వేలు గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయని చెప్పారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించేందుకు రాష్ట్రంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను అమలుచేయనున్నట్లు తెలిపారు.

# ఇరాన్ సంక్షోభంలోనూ బంగ్లాదేశ్‌కు భారత్ సాయం..

- 5,000 టన్నుల డీజిల్ సరఫరా



**న్యూఢిల్లీ – మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)** ఇండియా–బంగ్లాదేశ్ మధ్య కొంతకాలం క్రితం విబేధాలు తలెత్తిన సంగతి తెలిసిందే. అయితే, ఇటీవలి కాలంలో ఈ పరిణామాలు కాస్త మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. బంగ్లాదేశ్ అవసరం ఇండియాకు పెద్దగా లేకపోయినా.. ఇండియా అవసరం బంగ్లాకు ఉంది. అదే సమయంలో ఇండియా కూడా బంగ్లాదేశ్ అంశంలో సానుకూలంగానే స్పందిస్తోంది. తాజాగా బంగ్లాదేశ్‌కు ఇండియా 5,000 టన్నుల డీజిల్ సరఫరా చేసేందుకు సిద్ధమైంది. అది కూడా ఒక పక్క ఇరాన్ వార్ జరుగుతుండగా సరఫరా చేయడం విశేషం.గతంలో ఇండియా–బంగ్లాదేశ్ మధ్య చమురు సరఫరాపై ఒప్పందం కుదిరింది. దీనిలో భాగంగా ఇరు దేశాల మధ్య ఫ్రెండ్‌షిప్ పైప్‌లైన్ కూడా నిర్మించారు. అంతకుముందు చమురు సరఫరా రైల్వే ట్యాంకర్ల ద్వారా జరిగేది. బంగ్లాతో ఒప్పందం ప్రకారం ప్రతి ఏడాది బంగ్లాకు 1,80,000 టన్నుల డీజిల్‌ను ఇండియా సరఫరా చేయాలి. ఐదేళ్లపాటు ఈ ఒప్పందం అమలులో ఉంటుంది. దీనిలో భాగంగా తొలి విడతగా 5,000 టన్నుల డీజిల్‌ను ఇండియా బంగ్లాకు సరఫరా చేసింది. మంగళవారం నాటికి ఈ డీజిల్ బంగ్లాకు చేరుకుంటుందని అంచనా. అలాగే వచ్చే ఆరు నెలల్లో 90,000 టన్నుల డీజిల్ సరఫరా అవుతుందని భావిస్తున్నట్లు బంగ్లాదేశ్ పెట్రోలియం కార్పొరేషన్ ఛైర్మన్ ముహమ్మద్ రెజనూర్ రెహమాన్ అన్నారు. ఇది తమ దేశీయ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నిజానికి ఇండియా ఎప్పటినుంచో బంగ్లాకు చమురు సరఫరా చేస్తోంది. అలాగే, ఇక్కడి నుంచి విద్యుత్‌ను కూడా బంగ్లాక అందించేది. కానీ, రెండేళ్లక్రితం అక్కడ షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయాక పరిస్తితులు మారిపోయాయి. అక్కడ హిందువులపై దాడులు పెరిగిపోయాయి. ఇదే సమయంలో ఇంతకాలం బంగ్లాను నడిపించిన యూనస్ ప్రభుత్వం ఇండియాకు వ్యతిరేకంగా వ్యవహరించింది. ఇండియానుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసింది. అలాగే అదానీ సంస్థకు చెందిన ఝూర్ఖండ్ పవర్ ప్లాంట్ నుంచి విద్యుత్ తీసుకోవడాన్ని తగ్గించింది. కానీ, ఇప్పుడు బంగ్లాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో మళ్లీ పాత పద్ధతుల్లోనే ఇండియా–బంగ్లాదేశ్ మధ్య చమురు సరఫరా మొదలైంది.

# మొజ్తాబా ఖమేని ఎక్కడ..?


- ఇజ్రాయెల్ దాడిలో గాయపడ్డారా..?
- ఇరాన్ మీడియా హింట్



**న్యూఢిల్లీ– మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)** ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబా ఖమేనిని ఆ దేశ అసెంబ్లీ ఎన్నుకున్న సంగతి తెలిసిందే. అయితే, సుప్రీం లీడర్‌గా ఎన్నికైన తర్వాత కూడా మొజ్తాబా ఖమేని ఎక్కడా కనిపించడం లేదు. ప్రజల ముందుకు రాలేదు. బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. దీంతో ఆయన ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌కు చెందిన ఒక అధికారిక టీవీ ఛానెల్ చేసిన ప్రకటన ఇప్పుడు సంచలనంగా మారింది. ఇరాన్ మీడియా మొజ్తాబా ఖమేనిని 'జాన్‌బాజ్ ఆఫ్ రమదాన్' అని అభివర్ణించింది.అంటే యుద్ధంలో గాయపడిన వాడు అని అర్థం. రంజాన్ సమయంలో జరుగుతున్న యుద్ధం కావడంతో కూడా ఇలా వర్ణించింది. యుద్ధంలో శత్రువుల ద్వారా ఖమేని గాయపడినట్లు చేసిన ప్రకటనతో.. ఆయన తాజా యుద్ధంలో గాయపడ్డారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే యుద్ధం ప్రారంభమైన తర్వాత కానీ, తన తండ్రి, భార్య, కుటుంబం మరణించిన తర్వాత కానీ ఆయన ఎప్పుడూ బయట కనిపించలేదు. ఆయనకు సంబంధించిన ఒక ఫొటో, వీడియో కూడా బయటకు రాలేదు. ఆయన్నుంచి ఎలాంటి ప్రకటనా రాలేదు. దీంతో ఆయన గాయపడ్డారేమో అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అయితే, ఇరాన్ ఛానెల్ చెప్పినట్లు యుద్ధంలో గాయపడటం అంటే ఆయన శరీరానికి అయిన గాయంగానే పరిగణించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆయన కుటుంబాన్ని కోల్పోవడం కూడా గాయం కిందే లెక్క.దీంతో మొజ్తాబా నిజంగానే గాయపడ్డారా లేదా అనే విషయంలో క్లారిటీ లేదు. ఆయన ఎక్కడున్నారు అనే విషయంలో కూడా స్పష్టత లేదు. ఇక.. మొజ్తాబా ఎన్నికపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహంతోనే ఉన్నాడు. అతడి ఎంపికపై అసంతృప్తితో ఉన్న ట్రంప్.. మొజ్తాబా మనశాంతిగా ఉంటాడని తాను భావించడం లేదన్నారు. మొజ్తాబా ఎంపికను తాను అంగీకరించబోనని, అతడి బదులు ఇరాన్‌లో శాంతిని, సామరస్యాన్ని నింపే నాయకుడిని ఎన్నుకుంటే బాగుంటుందని అభిప్రాయపడ్డాడు.

# బహ్రెయిన్ నుంచి తెలుగు ప్రజల తరలింపు

**హైదరాబాద్: – మార్చి 10(నేటి దర్శిని ప్రతినిధి)** బహ్రెయిన్‌లో చిక్కుకున్న సుమారు 600 మంది తెలుగు ప్రజలను స్వదేశానికి తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. ఈరోజు నుంచి రోజూ ఒక విమానంలో వారిని భారత్‌కు తీసుకురావడానికి గల్ఫ్ ఎయిర్ సంస్థతో ఏపీ భవన్ అధికారులు ఏర్పాట్లు చేశారు. డీజీసీఏ, పౌరవిమానయాన శాఖ అధికారులతో చర్చల అనంతరం గల్ఫ్ ఎయిర్ సేవలు ప్రారంభించింది. ఈ రోజు 58 మందిని కొచ్చి విమానాశ్రయానికి తీసుకురానున్నారు



# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మిడ్జిల్, మార్చి 10, (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండలంలోని మసిగుండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారంరోజు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగింది. 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ విధులు నిర్వహించారు. డిఇఓ గా వైష్ణవి,ఐఎ. డి ఈ ఓ గా సౌమ్య,ఎంఈవో గా అక్షర, హెచ్ఎమ్ గా నవదీప్ విధులు నిర్వహించారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారి సరస్వతి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ శ్రీశైలం, గ్రామ ఉప సర్పంచ్ జనార్దన్, ఉపాధ్యాయులు రాజేష్, గ్రామ పెద్దలు వెంకటయ్య, మల్లేష్ మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి చదివితేనే భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని కాబట్టి విద్యార్థులు అందరూ కష్టపడి చదవాలని సూచించారు.

# నిరుపేద పిల్లలకు కృష్ణ గోపాల్ సేవా సమితి అల్పాహారం

- 250 మంది విద్యార్థులకు తృప్తికర భోజనం







**వనస్థలిపురం, మార్చి 10 (నేటి దర్శిని):** నిరుపేద పిల్లల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేకంగా అల్పాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 250 మంది విద్యార్థులకు పుష్టికరమైన అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, తాను స్వయంగా పిల్లలతో మాట్లాడి అందిస్తున్న అల్పాహారం లేదా ఆహారంలో ఎలాంటి లోపాలు ఉన్నాయా అని తెలుసుకున్నానని తెలిపారు. దాదాపు ఒక సంవత్సరం నుంచి సమితి అందిస్తున్న ఆహారాన్ని పిల్లలు ఎంతో ఇష్టంగా తీసుకుంటున్నారని వారు చెప్పడం తనకు ఆనందాన్ని కలిగించిందన్నారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు కూడా మాట్లాడుతూ, సమితి అందించే ఆహారాన్ని విద్యార్థులు ఎంతో ఆనందంగా స్వీకరిస్తున్నారని, పిల్లల ఆరోగ్యానికి ఇది ఎంతో ఉపయోగకరమని అభినందించారు. ఈ సేవా కార్యక్రమంలో సమితి కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, ఈసీ సభ్యులు పాకా సతీష్ యాదవ్, సునీల్ దారాడే తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన 5కే రన్....




**ఆమనగల్, మార్చి10(నేటి దర్శిని ప్రతినిధి);** ఆమనగల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనబిప్రగతి ప్రణాళికలో భాగంగా 5కే రన్ ను ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్, మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ వివిధ శాఖల అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజాపాలనబిప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత,పారిశుద్ధ్యం, సంస్థల నిర్వహణ రికార్డుల నిర్వహణ మరియు పరిపాలన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం నాడు ఉదయం 5కే రన్ ను విజయవంతంగా నిర్వహించారు. పట్టణ యువకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జానకిరామ్ రెడ్డి, ఆమనగల్ మండల విద్యాధికారి పాండు, ప్రముఖ సంఘ సేవకులు 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, 12వ వార్డు కౌన్సిలర్ నాగిళ్ల జగన్, 9 వ వార్డ్ కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్, ముక్తాల వెంకటయ్య, ఎనమల్ల రమేష్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యంగలి రఘు, పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది,పట్టణ యువకులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ను తొలగించాలని నిరాహార దీక్ష





- నిరాహార దీక్షలో ఉద్రిక్తత వ్యక్తి ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్యానికి ప్రయత్నం

**ఉమ్మడి వరంగల్, మార్చి 10 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నగరంలోని మడికొండ చౌరస్తాలో డంపింగ్ యార్డ్ నిర్మూలన హడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టింది. మడికొండ, రాంపూర్ గ్రామాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ ను తరలించాలని కోరుతూ ప్రజావాణిలో ఫిర్యాదులు చేసిన ఫలితం లేకపోవడంతో స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, యువకులు ,గ్రామ పెద్దలు , నాయకులు కలిసి నిరాహార దీక్ష చేపట్టారు. స్థానికుల కథనం ప్రకారం 15 ఏళ్లుగా ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో అందులో నుంచి వెలువడుతున్న విషవాయువులతో ప్రజలు ఆరోగ్య రీత్యా అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చెత్తకు మంటలు పెట్టినప్పుడు పొగ ఇళ్లల్లోకి ప్రవేశించి దుర్వాసనతో శ్వాసకోశ వ్యాధులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల ముందు అనేక హామీలు కురిపించి డంపింగ్ యార్డ్ మారుస్తామని చర్యలు తీసుకుంటున్నామని హామీలు ఇచ్చారు. ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో నిరాహార దీక్షలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ సమస్యపై అధికారులు ,రాజకీయ నాయకులు స్పందించకపోవడంతో, నిరాహార దీక్షలో ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా పండుగ రాజ్ కుమార్ అనే వ్యక్తి వంటిపై డిజిల్ పోసుకొని ఆత్మహత్యానికి ప్రయత్నం చేశారు. ఈ సంఘటనను గమనించిన స్థానికులు ఆదుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ ను ఈ ప్రాంతం నుంచి తరలించాలని కోరుతున్నారు.

# బీసీలకు రూ.50 వేల కోట్లు కేటాయించాలి

- మెపా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల విజేందర్ ముదిరాజ్




**హనుమకొండ, మార్చి 10 (నేటి దర్శిని):** బీసీ వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.50 వేల కోట్లు కేటాయించాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల విజేందర్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. దేశంలో బీసీలు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ వారికి తగిన న్యాయం జరగడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు చేసి బీసీ వర్గాలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మెపా పిలుపు మేరకు ఈ నెల 20న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల కోసం రూ.50 వేల కోట్లు కేటాయించాలని విజేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని కోరారు. అట్రాసిటీ చట్టాన్ని బీసీ కులాలకు కూడా వర్తింపజేయాలని, కేంద్రంలో ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. బ్యాంకులతో సంబంధం లేకుండా బీసీ వర్గాలకు చెందిన చిన్న వ్యాపారులకు వ్యక్తిగత రుణాలుగా రూ.10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాల పిల్లలకు ఉచిత విద్య అందుబాటులోకి తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# స్వచ్ఛ ఆటో కార్మికులపై సీఎం వ్యాఖ్యలు అర్థరహితం

- ఆటోనగర్ డంప్ యార్డు వద్ద నిరసన
- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్
- స్వచ్ఛ ఆటో కార్మికుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని విజ్ఞప్తి
- డంపింగ్ యార్డును ప్రైవేట్ సంస్థలకు అప్పగించొద్దని హెచ్చరిక
- కరోనా సమయంలో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్



**ఎల్బీనగర్, మార్చి10 (నేటి దర్శిని):** హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న జీహెచ్ఎంసీ స్వచ్ఛ ఆటో కార్మికులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా జీహెచ్ఎంసీ స్వచ్ఛ టిప్పర్, ఆటో డ్రైవర్ జేఏసీ చైర్మన్ ఆలకుంట రాము ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ పరిధిలోని ఆటోనగర్ డంప్ యార్డు వద్ద కార్మికులతో కలిసి సీఎం వ్యాఖ్యలకు నిరసనగా ఆయన ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నగర పరిశుభ్రత కోసం ఇంటింటికి చెత్త సేకరిస్తూ వేలాది కుటుంబాలు ఈ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో కార్మికుల సమస్యలను గుర్తించి స్వచ్ఛ ఆటోలను పంపిణీ చేశారని, అయితే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తోందని ఆయన విమర్శించారు. ఐదువేల ఆటోలను ఎక్కడ పంపిణీ చేశారో ప్రభుత్వం వెంటనే వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.డంపింగ్ యార్డును రాంకీ వంటి ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని కోరారు. కార్మికులకు వైద్య ఆరోగ్య భీమా, ఇన్సూరెన్స్, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, పింఛన్లు, పిల్లలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా నగర పరిశుభ్రత కోసం స్వచ్ఛ కార్మికులు సేవలందించారని గుర్తు చేశారు. కరోనా సమయంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఒక్కో కుటుంబానికి రూ.30 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.నగర పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న స్వచ్ఛ ఆటో టిప్పర్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సబ్సిడీపై ఆటో రిక్షాలు ఇవ్వాలని, చెత్త తరలింపుకు అవసరమైన డంపింగ్ యార్డులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్ పి.కృష్ణతో పాటు కార్మికులు బాలస్వామి, సంతోష్, భాషా, రాజేష్, రామకృష్ణ, నరసింహా, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన అట్టర్ ప్లాప్ ప్రగతి ప్రణాళిక' ఓ పెద్ద ట్రాప్!

- పాత దరఖాస్తులకే దిక్కులేదు - మళ్ళీ కొత్త నాటకాలా?
- కాంగ్రెస్ సర్కార్‌పై విరుచుకుపడ్డ బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**మిడ్జిల్, మార్చి 10, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అంతా పచ్చి అబద్ధమని, ప్రజలను మరోసారి వంచించేందుకే ఈ కొత్త డ్రామాకు తెరలేపారని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నేటి దర్శిని ప్రతినిధితో మాట్లాడుతూ... ప్రభుత్వ తీరును ఎండగట్టారు. అధికారంలోకి వచ్చిన కొత్తలో ఆరు గ్యారెంటీల పేరుతో ఊరూరా తిరిగిన ప్రభుత్వం, లక్షలాది దరఖాస్తులను సేకరించింది. తీరా చూస్తే ఆ దరఖాస్తులన్నీ ఇప్పుడు అధికారుల అల్మారాల్లో, చెత్తబుట్టల్లో మూలుగుతున్నాయన్నారు. పాత దరఖాస్తులకే అతీగతీ లేనప్పుడు, మళ్ళీ ప్రగతి ప్రణాళిక 99 రోజులు అంటూ ప్రజల ముందుకు వెళ్లడం సిగ్గుచేటని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి విమర్శించారు. వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు, ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకే ఈ కొత్త కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. అసాధ్యమైన హామీలతో అధికారంలోకి వచ్చి, రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ఇచ్చిన వాగ్దానాల అమలుపై చిత్తశుద్ధి లేని ప్రభుత్వం, కేవలం కాలయాపన చేసేందుకే ఇలాంటి ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రగతి ప్రణాళిక ఒక అబద్ధమని, ఇది అబద్ధాల పునాదులపై నిర్మించిన ప్రచారమని, దీనిని నమ్మడానికి ప్రజలేమీ అమాయకులు కారని ఆయన తెలిపారు. అసమర్థ పాలనతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం వచ్చిందని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రగతి పేరుతో చేసే ఆర్భాటాలను ప్రజలు నమ్మవద్దని, వాగ్దానాల అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దర్శించుకున్న ఎమ్మెల్యే



**ఉమ్మడి వరంగల్, మార్చి 10 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నగరంలోని 48, 49 డివిజన్ లో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సిడిఎఫ్ నిధుల ద్వారా 10 లక్షలు అందజేస్తానని ప్రకటించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# వరంగల్ నగర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు ఏప్రిల్ లో ప్రారంభం....!



**ఉమ్మడి వరంగల్, మార్చి 10 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ మహానగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వము ఇటీవల రూపాయలు 5,57.20 కోట్లు మంజూరు చేసింది. వరంగల్ మహానగరంలోని 9 జోన్లు 13 సబ్ జోన్లు పరిధిలో నిర్మాణం చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో మొదటి దశ పనులను ఉనికి చర్ల, చింతగట్టు, హసన్పర్తి ప్రాంతాలలో చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. మిగిలిన నగర ప్రాంతాల్లో దశలవారీగా పనులు కొనసాగుతాయని, ఏప్రిల్ నెల నుంచి పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. వరంగల్ నగర డ్రైనేజీ వ్యవస్థకు స్వాగత పరిష్కారం లభిస్తుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# కోమట్లగూడెంలో చిన్నారి మను శ్రీకు రూ.10,016 ఫిక్స్‌డ్ డిపాజిట్

- డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమంలో చిన్నారి ప్రతిభకు ప్రోత్సాహం
- పోస్ట్ ఆఫీసులో డిపాజిట్ చేసిన వైఎస్సార్ యూత్

**ఖమ్మం, మార్చి 10 (నేటి దర్శిని):** ఖమ్మం జిల్లా చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామంలో నిర్వహించిన శ్రీ అంకమ్మ తల్లి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను అలరించారు. ఈ సందర్భంగా అమరజీవి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ కోమట్లగూడెం వైఎస్సార్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కన్సొలేషన్ బహుమతి అందజేశారు.



గ్రామానికి చెందిన కనతాల రాంబాబుసరిత దంపతుల కుమార్తె చిన్నారి మను శ్రీకు రూ.10,016 నగదు బహుమతిని అందజేశారు. అయితే చిన్నారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆ మొత్తం మొత్తాన్ని గ్రామంలోని పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా జమ చేయడం విశేషంగా నిలిచింది. చిన్నారి విద్యాభివృద్ధికి ఉపయోగపడేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైఎస్సార్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మను శ్రీ తల్లిదండ్రులు వైఎస్సార్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన గ్రామ పెద్దలు, యువకులు, నిర్వాహకులు మరియు గ్రామ ప్రజలందరికీ వైఎస్సార్ యూత్ తరపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక సేవకు, చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించడానికి మంచి ఉదాహరణగా నిలిచింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో యువత ముందుకు వచ్చి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయ సహకారాలు అందించాలని గ్రామ పెద్దలు, యువత ఆకాంక్షించారు.

# ప్రజా పాలనబిప్రగతి ప్రణాళికలో కరెంటు సమస్యలు తీర్చిన విద్యుత్ శాఖ అధికారులు



**ఆమనగల్, మార్చి10(నేటి దర్శిని ప్రతినిధి);** ఆమనగల్ మండల పరిధిలోని రామ్నుంతల గ్రామపంచాయతీలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను గ్రామ సర్పంచ్ వి. శ్రీను నాయక్ విద్యుత్ అధికారులతో కలిసి సమస్యలను మంగళవారం నాడు పరిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనబిప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పరిశుభ్రత, పారిశుద్ధ్యం ,వీధి దీపాల ను సరి చేయడం, విద్యుత్ సమస్యలను పరిష్కరించడం జరిగింది. విద్యుత్ శాఖ చేపట్టిన స్పెషల్ డ్రైవ్ లో గ్రామంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ సమస్యలు, రోడ్డుకు అడ్డంగా, ఇబ్బందిగాఉన్న స్తంభాలను తొలగించడం, మరియు ఇళ్లపై ఉన్న కరెంటు వైర్లను తీసివేయడానికి ప్రణాళికలు ,వేస్తూ కొన్ని పనులను విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించి, గ్రామంలో ఉన్న కరెంటు కు సంబంధించిన సమస్యలను విద్యుత్ శాఖ అధికారులతో కలిసి గ్రామ సర్పంచ్ సరి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామ్నుంతల సర్పంచ్ వర్త్యవత్ శ్రీను నాయక్, ఉప సర్పంచ్ రాజేశ్వరి మోహన్, విద్యుత్ శాఖ డి ఈ గోపాలకృష్ణ, ఏడి బాలకృష్ణ , ఏఈ శంకర్ నాయక్ , అవ్వారి శ్రీశైలం,వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఎర్రబెల్లి జాతర

- భారీగా తరలివచ్చిన భక్తులు

**నిడమనూరు, మార్చి10 (నేటి దర్శిని):** నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి మూడు రోజుల పాటు నిర్వహించే మాణిక్యమ్మ దేవి లింగమంతుల స్వామి జాతర మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య ముగిసింది. జాతర చివరి రోజైన మంగళవారం మాణిక్యమ్మ దేవి లింగమంతుల స్వామి గొర్ల మంద ప్రవేశం కార్యక్రమంతో ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ జాతరకు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి యాదవులు సహా ఇతర వర్గాల భక్తులు భారీగా తరలివచ్చి దేవతలను దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. మూడు రోజుల పాటు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ



చైర్మన్ మన్నే వెంకన్న యాదవ్, గ్రామ సర్పంచ్ అయితగోని మధు, మన్నే రంజిత్ యాదవ్, తాటి సత్యపాల్, సిరిగిరి రాజశేఖర్ రెడ్డి, పెద్ద మాము మధు, మెరుగు రామలింగయ్య, అయితగోని నాగరాజు, మసిముక్కు మట్టయ్య, వట్టికోటి శ్రవణ్, తాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి ఉత్సవాలు

- రామంతాపూర్ ఎంపీపీ ఎస్ స్కూల్ ఉపాధ్యాయులకు సన్మానం



**మేడ్చల్ మల్కాజ్గిరి/ఉప్పల్: (నేటి దర్శిని):** రామంతాపూర్, మార్చి 10, జ్యోతిరావు పూలే సేవా సంఘం రామంతాపూర్ అధ్యక్షులు బుర్ర మహేందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామంతాపూర్ ఎం పీ పీ ఎస్ స్కూల్ ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది. స్కూల్ హెడ్మాస్టర్ రేణుక, నాగజ్యోతి,శాంతా దేవి, పద్మజ,మధుకల,హేమ, మౌనిక కి మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు దీటి మల్లయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముత్తినేని జగదీష్,లక్ష్మణ్, సింగారపు మల్లేష్ యాదవ్, పూనం ధ్రువే, వి సురేష్, గంట శంకరయ్య పాల్గొన్నారు.

# సాయిరాం కాలనీలో సిసి రోడ్ల నిర్మాణ పనులు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**బి.యన్ రెడ్డి నగర్, మార్చి10 (నేటి దర్శిని):** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాయిరాం కాలనీలో నూతనంగా చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మంగళవారం పరిశీలించారు. పనుల నాణ్యతను పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, లెవెల్ సరిచూసుకుంటూ నిర్వహించాలని సూచించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రతి కాలనీ సమస్యలను



పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సంజీవరెడ్డి, కల్చరల్ సెక్రటరీ శ్రీదేవి, రామ్మూర్తి, అడ్వైజర్ జనార్ధన్, ఈసీ సభ్యుడు రవీందర్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం వర్క్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరాల మైసమ్మ ఆలయంలో నాగుపాము దర్శనం..

● అమ్మవారి మహిమగా భావిస్తున్న భక్తులు




**కొత్తపేట, మార్చి10 (నేటి దర్శిని):**
కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్, జనప్రియ క్వార్టర్స్ అసోసియేషన్ కమాన్ వద్ద ఉన్న వరాల మైసమ్మ అమ్మవారి ఆలయంలో మంగళవారం ఒక ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ఆలయంలో ఉన్న పుట్టలో నుంచి ఒక నాగుపాము బయటకు వచ్చి, ఆలయానికి ఎదురుగా ఉన్న బీజేపీ నాయకుడు అశ్విన్ సింగ్ కార్యాలయంలోకి ప్రవేశించింది. ఈ సంఘటనను గమనించిన స్థానికులు మరియు భక్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. కొంతసేపటికి ఈ విషయం పరిసర ప్రాంతాల్లో వ్యాపించడంతో పలువురు భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. నాగుపాము దర్శనం వరాల మైసమ్మ అమ్మవారి దివ్య మహిమగా భావిస్తూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతోనే ఈ దివ్య సంఘటన జరిగిందని భక్తులు విశ్వసిస్తూ, "జై వరాల మైసమ్మ తల్లి" అంటూ భక్తి భావంతో ప్రార్థనలు చేశారు. స్థానికులు ఈ ఘటనను ఆధ్యాత్మిక సంకేతంగా భావిస్తూ అమ్మవారి ఆలయాన్ని దర్శించడానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

# సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**తుక్కుగూడ, మార్చి 10 (నేటి దర్శిని):**
తుక్కుగూడ జిహెచ్ఎంసి పరిధిలోని రావిర్యాల గ్రామంలోని సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి బారులు తీరారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం నైవేద్యంగా సమర్పించారు. అలాగే సత్యనారాయణ స్వామి వ్రతాలను కూడా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా ప్రసన్నాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

● ప్రసన్నాంజనేయ స్వామి 52వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి
● మహేశ్వరం రామకృష్ణపురంలో ప్రసన్నాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలకు విశేష భక్తుల రద్దీ





**మహేశ్వరం, మార్చి 10 (నేటి దర్శిని):**
మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణపురం డివిజన్‌లోని శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన 52వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి 52వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఇంత వైభవంగా జరగడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. గత 52 సంవత్సరాలుగా ఈ ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచి భక్తులకు ఆశీస్సులు అందించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఆంజనేయ స్వామి కృపతో మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రామభక్తుడైన హనుమంతుడు మనందరికీ కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఉత్సవాలను క్రమశిక్షణతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ తలాటి రమేష్, ఈఓ ఉమారాణి మరియు ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. రాజకీయ పదవులు వస్తుంటాయి, పోతుంటాయి కానీ దైవ సేవ, ప్రజా సేవ నిరంతరం కొనసాగాలని తెలిపారు. హనుమంతుడి సేవలో పాల్గొనడం తన పూర్వజన్మ సుకృతమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, రామకృష్ణపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మన్ సురేష్, రాష్ట్ర బీసీ నాయకులు గట్ల రవీంద్ర, యువజన కాంగ్రెస్ నాయకులు ముప్పిడి లింగస్వామి గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, యాదవ రెడ్డి, అల్లేటి కిరణ్, రామకృష్ణ గౌడ్, భూపాల్ రెడ్డి, జగన్నాథం, రామారావు, ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ, కమిటీ సభ్యులు విజయలక్ష్మి, శ్రీమన్నారాయణ వెంకటేశ్వర్లు, సాయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

● కళాశాల ప్రిన్సిపాల్ ప్రధాన చార్యులు ప్రొఫెసర్ శ్రీపాద శార్వాణి





**ఆమనగల్, మార్చి 10, (నేటి దర్శిని ప్రతినిధి):**
అమనగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 4వ రోజు కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి ఆధ్వర్యంలో నిర్వహించారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 4వ రోజు కాలేజీలోని ఫర్నిచర్ పరిశుభ్రత, లేబరేటరీ పరికరాల క్లీనింగ్, లైబ్రరీ బుక్స్ క్రమ పద్ధతిలో అమర్చుట మరియు క్లీనింగ్ చేయడం జరిగింది. విద్యార్థులు ప్రతి ఒక్కరు కార్యక్రమంలో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈరోజు జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులైన రాజకుమార్, గోపాల్, శ్రీవాణి నవనీత ,రాజు,హరీష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# అక్రమార్కులకు అడ్డేది..?

● రెచ్చిపోతున్న ఇసుక మాఫియా.
● తగ్గేది లేదంటున్న ఇసుక మాఫియా





**మిడ్జిల్, మార్చి 10, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
మిడ్జిల్ మండల పరిధిలోని కొత్తపల్లి, కొత్తూరు, మిడ్జిల్, గ్రామానికి చెందిన ఇసుక వ్యాపారం మాకొద్దా అంటూ తనకున్న ట్రాక్టర్లతో పట్టపగలే తన స్వగ్రామమైన కొత్తపల్లి పక్కనే ఉన్న దుందుభి వాగు లో యథేచ్ఛగా పట్టపగలే ఇసుకను తవ్వేస్తూ కొందరు కూలీలతో ట్రాక్టర్ ల ద్వారా ఒడ్డుకు చేర్చి, ఇసుకను పోగు చేసి డంపు వేస్తూ రాత్రి సమయంలో, తలకొండపల్లి,జడ్చర్ల, మహబూబ్ నగర్, వంటి పట్టణాలకు తరలించి సొమ్ము చేసుకుంటుంది. వివరాల్లోకి వెళితే కొన్ని సంవత్సరాలుగా దుందుభి వాగులో నుండి ఇసుకను తవ్వి స్తు కొందరు కూలీల సహాయంతో ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంపులుగా వేసి రాత్రి సమయంలో టిప్పర్ల ద్వారా పట్టణాలకు చేర్చి అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంది. రాత్రింబవళ్లు తేడా లేకుండా ఒక సాధారణ యాతెచ్ఛగా దుందుభి వాగులో నుండి ఇసుకను తోడేసి అమ్ముకుంటున్న ఎవరు పట్టించుకోవడం లేదు. ధైర్యంగా ట్రాక్టర్ల దగ్గరే కూర్చొని కూలీలతో పని చేయిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టేస్తూ జీవనం సాగిస్తుంది. యతెచ్చాగా ఇసుకను తవ్విస్తూ ఇస్తాను సారంగా, విచ్చలవిడిగా ఇసుకను తరలిస్తూ పెద్ద ఎత్తున ఇసుక దందా నిర్వహిస్తోంది. ఇసుక దందాలో మేము సైతం వాగును గుల్ల చేసి అమ్ముకుంటాము అని అంటున్న మిడ్జిల్ గ్రామానికి ఇసుకపై ఇంత దోపిడీ జరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అని అంటున్న గ్రామస్తులు. ఇసుక వ్యాపారం నడిపిస్తుంది అంటే రాను రాను చిన్నపిల్లలు కూడా ఇసుక వ్యాపారానికి అలవాటు పడతారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, మైనింగ్ శాఖ, పోలీసులు తగు చర్యలు తీసుకొని, ఇసుక వ్యాపారులకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే జైలుకే..!

● డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఇద్దరూ వ్యక్తులకు 3 రోజుల జైలుశిక్ష





**గోదావరిఖని: మార్చి10(నేటి దర్శిని):**
రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డీ. రాజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో డ్రంక్&డ్రైవ్ లో పట్టుబడిన 17మందిని మంగళవారం గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరుపరుచగా 15మందికి 30వేల రూపాయల జరిమానా విధించారు. రెండవసారి పట్టుబడిన ఇద్దరికి మూడు రోజులజైలు శిక్ష విధించారు. వీరిలో ఒక వ్యక్తి గోదావరిఖనిలో ఆటో డ్రైవర్ గా పనిచేస్తుండగా, మరొక వ్యక్తి ఎన్టీపీసీ పవర్ ప్లాంట్ లో ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. వీరిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని రామగుండం ట్రాఫిక్ సిఐ బి రాజేశ్వర రావు తెలిపారు. సీఐ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనం నడప రాదని నడిపినచో వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే వాహనానికి సంబంధించిన పత్రములు, టూ వీలర్ వెహికల్స్ నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సిఐ సూచించారు.

# నెట్టింట రామాయణం ఫోటోలు

## అవి నకిలీవంటూ చిత్రబృందం కామెంట్




భారీ బడ్జెట్‌తో బాలీవుడ్ నుంచి రాబోతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణం'కు సంబంధించి సోషల్ మీడియాలో ఒక ఫొటో తెగ వైరలవుతున్నాయి. ఈ సినిమా షూటింగ్ సెట్స్ నుంచి రాముడిగా నటిస్తున్న రణబీర్‌తో పాటు సీతగా నటిస్తున్న సాయి పల్లవిల ఫొటోలు లీక్ అయ్యాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం స్పందిస్తూ.. ఆ ఫొటోలు నకిలివని.. అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో సృష్టించిన ఫేస్-స్వాప్ చిత్రాలని చిత్రబృందం తెలిపింది. 2015లో ప్రసారమైన 'సియా కే రామ్' సీరియల్‌లోని స్టిల్స్‌ను తీసుకుని, అందులోని నటీనటుల ముఖాలకు బదులుగా రణబీర్, సాయి పల్లవి ముఖాలను ఆకతాయిలు ఎడిట్ చేసినట్లు చిత్రబృందం తెలిపింది.నితీష్ తివారీ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రంలో రణబీర్ కపూర్, సాయి పల్లవితో పాటు రావణుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఈ భారీ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో మొదటి భాగం 2026 దీపావళికి ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉండగా అధికారిక పోస్టర్లు త్వరలోనే విడుదల కానున్నాయి.



గ్లామర్ షోతో టాలీవుడ్‌ను షేక్ చేస్తున్న ఫరియా బ్యూటీ..

# గోపీచంద్ మూవీలో రీతూవర్మ



హీరో గోపీచంద్ మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. సంకల్ప్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. గోపీచంద్ 33వ చిత్రంగా ఇది ప్రచారంలో ఉంది. భారీ బ్జడెట్‌తో రానున్న ఈ సినిమాలో రీతు వర్మను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఆమె పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో రీతూ 'సత్యవతి' అనే పాత్రలో కనిపించనున్నట్లు తెలిపారు. పోస్టర్‌లో ఆమె లుక్ పవర్‌ఫుల్‌గా, పాత్రకు తగ్గట్టుగా వైవిధ్యంగా కనిపిస్తోంది. 7వ శతాబ్దానికి చెందిన, చరిత్రలో పెద్దగా వెలుగులోకి రాని ఓ యదార్థ సంఘటన నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతుండటం విశేషం. మరింత సమాచారం, ఇతర నటీనటుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# ప్రభాస్ స్పిరిట్ కోసం అభిమానుల ఎదురుచూపు

## యాక్షన్ డ్రామాతో పోటీ లవ సెంటిమెంట్స్




రాజాసాబ్ డిజాస్టర్‌తో ఇప్పుడు ప్రభాస్ అభిమానులు ఆయన తదుపరి సినిమా స్పిరిట్ కోసం తెగ ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ నటిస్తున్న భారీ ప్రాజెక్ట్‌లలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా స్పిరిట్ అభిమానుల అంచనాలకు తగ్గట్లుగా రూపొందించడంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రయత్నిస్తున్నారు. ఈ చిత్రం ఒక పవర్‌ఫుల్ కాప్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ ప్రకటించినప్పటి నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ నటి తృప్తి దిమ్రి నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ప్రస్తుత షెడ్యూల్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరణ జరుగుతుండగా, అది పూర్తయ్యిన వెంటనే ఒక గ్రాండ్ సాంగ్‌ను షూట్ చేయాలని చిత్రబృందం ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ పాట సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ముఖ్యంగా ఈ సాంగ్‌లో ప్రభాస్ మాస్ స్టెప్స్‌తో పాటు తృప్తి దిమ్రి గ్లామర్ కూడా హైలైట్‌గా ఉండనుందని చెబుతున్నారు. భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్‌తో ఈ పాటను తెరకెక్కించేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నారని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇక 'స్పిరిట్' సినిమా మొత్తంగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది. ఇందులో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన పోస్టర్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ముఖ్యంగా ప్రభాస్ లుక్ పూర్తిగా వైల్డ్ అండ్ మాస్ అవతార్‌లో ఉండటంతో అభిమానుల్లో ఈ సినిమాపై హైప్ మరింత పెరిగింది. కథలోని ఎమోషన్, యాక్షన్‌కు తగ్గట్టుగా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా ప్రత్యేకంగా ఉండబోతుందని సమాచారం. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను టి-సిరీస్‌తో పాటు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందించేందుకు మేకర్స్ ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కథ విషయానికి వస్తే, 'స్పిరిట్' మెయిన్ కాన్సెప్ట్ పూర్తిగా కొత్తగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తన స్టైల్‌కు తగ్గట్టుగా రియలిస్టిక్ యాక్షన్‌తో పాటు గట్టి ఎమోషనల్ ఎలిమెంట్స్ కూడా ఈ సినిమాలో చూపించనున్నారని టాక్ వినిపిస్తోంది.

# సుస్మిత బర్త్‌డే... చిరు ఎమోషనల్ పోస్ట్



మెగాస్టార్ చిరంజీవి కేవలం వెండితెరపైనే కాదు, నిజ జీవితంలోనూ ఒక గొప్ప తండ్రిగా తన బాధ్యతలను, ప్రేమని ఎప్పడూ చాటుకుంటూనే ఉంటారు. తాజాగా తన పెద్ద కుమార్తె, నిర్మాత సుస్మిత కొణిదెల పుట్టినరోజును పురస్కరించుకుని చిరు ఎమోషనల్ నోట్‌ని అభిమానులతో పంచుకున్నాడు. నా వేలు పట్టుకుని నడకలు నేర్చుకున్న ఆ చిన్నారి నుంచి.. ఈరోజు ఎంతో బాధ్యతాయుతమైన, హుందాతనమున్న స్త్రీగా ఎదిగిన నిన్ను చూస్తుంటే గర్వంగా ఉంది. ఒకప్పుడు తన సినిమాలను చూస్తూ మురిసిపోయిన నా కూతురు, ఈరోజు నా సినిమాకే నిర్మాతగా మారి, తనకు ఒక మెమరబుల్ బ్లాక్‌బస్టర్‌ను అందించడం ఒక తండ్రిగా తనకు దక్కిన అత్యంత ప్రత్యేకమైన గౌరవమని చిరు కొనియాడారు. నా ప్రియమైన హనీ పాపా.. నువ్వు చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించాలని, ఎప్పడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. నీ కీర్తి ఇలాగే వెలుగులీనాలి అంటూ మెగాస్టార్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ఈ పోస్ట్‌కి చిరంజీవి తన కూతురిని చిన్నప్పుడు ఎత్తుకున్న ఫోటోతో పాటు, ప్రస్తుత ఫోటోను కూడా జత చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365